


తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 93 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ శనివారం- 28 - ఫిబ్రవరి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## ఏపీకి మరో భారీ పరిశ్రమ..
## దేశంలోనే తొలి ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్



- ఏపీకి రానున్న దేశంలోనే తొలి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1350 కోట్ల పెట్టుబడి
- అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- 2026 అక్టోబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యం
- ఈ ప్రాజెక్టుతో సుమారు 200 మందికి ప్రత్యక్ష ఉపాధి

## దిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే
## బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా'

- ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు- సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది
- కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : దిల్లీ రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగింది. దిల్లీ మద్యం విధానం కేసులో కోర్టు నుంచి ఊరట లభించిన నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ పార్టీని రాజకీయంగా నశింపజేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. అంతేకాదు, దిల్లీలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, అందులో భారతీయ జనతా పార్టీ 10 సీట్లకంటే ఎక్కువ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

### నిజాయతీపై మచ్చ వేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర

శుక్రవారం మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్, మద్యం విధానం కేసులో మిగతా..2లో

## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

- ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయన్న మోదీ
- గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందన్న ప్రధాని



ఢిల్లీ : దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. 'వికసిత్ భారత్' కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా మిగతా..2లో

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ



- ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదన్న బండి సంజయ్
- రైతు భరోసా నిధులపై మీ మాట మీరే విస్మరిస్తారా అని ప్రశ్న
- రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా మిగతా..2లో

# సీఎం రేవంత్‌రెడ్డితో ముగిసిన మాజీ మావోయిస్టు నేతల భేటీ

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన మాజీ మావోయిస్టులు
- దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్న
- కీలక ప్రాధాన్యత సంతరించుకున్న సమావేశం



హైదరాబాద్: సచివాలయంలోని సీఎం రేవంత్ రెడ్డితో ఆరుగురు మాజీ మావోయిస్టు నేతల భేటీ ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డితో కీలక చర్చలు జరిపారు. పొలిటికల్ ఎజెండాపైన పలు రకాలుగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, స్పెషల్ బ్రాంచీ ఐజీ సుమతి పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో స్పీకర్‌ను కలిసిన మల్లు భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు

- మర్యాదపూర్వకంగా సభాపతిని కలిసిన తెలంగాణ మంత్రులు
- మార్చి 5న జరగనున్న కుమారుడి వివాహానికి ఆహ్వానించిన భట్టివిక్రమార్క
- అంతకుముందు, కనకదుర్గమ్మను దర్శించుకున్న భట్టివిక్రమార్క



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మిగతా..2లో

## బొత్స త్వరగా కోలుకోవాలన్న పవన్ కల్యాణ్



- బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను
- ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థన
- ఓ ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం

అమరావతి : వైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు వార్తలు రావడం తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బొత్స సత్యనారాయణ త్వరగా కోలుకోవాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. "శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ త్వరగా ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తున్నాను. మిగతా..2లో

## బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి



- బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో పర్యటించిన కిషన్ రెడ్డి
- బస్తీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి
- మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు ఆదేశం

హైదరాబాద్ : సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు పర్యటించారు. గల్లీ గల్లీ తిరుగుతూ బస్తీ వాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డారు. బీజేపీని రాజకీయంగా దెబ్బతీసి, నగరాన్ని మజ్లిస్ పార్టీకి అప్పగించేందుకే మిగతా..2లో


## రాష్ట్రానికి మరో కీలక కంపెనీ - తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి



- తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్న సంస్థ
- తొలిదశలో ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనున్న ప్లాంట్
- ప్రొటీరియల్ సంస్థ ఛైర్మన్ శాన్ స్టాక్ తో ముఖాముఖి

అమరావతి : రాష్ట్రంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని ప్రకటించాయి.

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట
# రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్



- వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే
- 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా
- గృహ నిర్మాణం, వ్యవసాయరంగపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

అమరావతి : రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణంపై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తిచేసి ఇస్తామన్నారు. 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

### రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి: సీఎం చంద్రబాబు

ఉద్యాన పంటల్లో రాయలసీమను నెంబర్‌వన్ : అనంతరం వ్యవసాయరంగ బడ్జెట్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యాన పంటల్లో ప్రపంచంలోనే రాయలసీమను నెంబర్‌వన్‌గా చేస్తామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల దిగుబడుల్ని 400 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయిందని

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ..
## నారా లోకేశ్ చేతులమీదుగా శంకుస్థాపన



- రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్
- రూ.2,300 కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ
- ఈ ప్రాజెక్టు ద్వారా 1,750 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు
- మొత్తం 102.48 ఎకరాల భూమిని కేటాయించిన ప్రభుత్వం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికల్లో భాగంగా మరో భారీ పరిశ్రమ ఏర్పాటవుతోంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో మిగతా..2లో

వార్త నిర్భయం
శనివారం- 28 - ఫిబ్రవరి - 2026

మొదటి పేజి తరువాయి

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ..
# నారా లోకేశ్ చేతులమీదుగా శంకుస్థాపన

ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బ్లూ జెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ (బీజేహెచ్ఎల్) తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రూ.2,300 కోట్ల భారీ పెట్టుబడితో రానున్న ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు (ఫిబ్రవరి 28) శంకుస్థాపన చేయనున్నారు. మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న బ్లూ జెట్ హెల్త్‌కేర్, శాస్త్ర ఆధారిత ప్రత్యేక ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల తయారీలో జాతీయ స్థాయిలో మంచి పేరున్న సంస్థ. ఈ సంస్థ రాంబిల్లి సెజ్‌లో ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధిలోని సీతపాలెం వద్ద 102.48 ఎకరాల భూమిని కేటాయించింది. ఎకరాకు రూ.40 లక్షల చొప్పున భూమిని కేటాయించడంతో పాటు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అదనపు ప్రోత్సాహకాలను కూడా మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సంస్థ మొత్తం రూ.2,300 కోట్ల పెట్టుబడిని దశల వారీగా పెట్టనుంది. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1,750 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. 2028-29 ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాలని బ్లూ జెట్ హెల్త్‌కేర్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ పెట్టుబడి రాకతో స్థానిక పారిశ్రామిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ప్రధాన పరిశ్రమకు అనుబంధంగా అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటై పరోక్షంగా మరికొందరికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీ రంగంలో ఒక కీలక గమ్యస్థానంగా మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## ఏపీకి మరో భారీ పరిశ్రమ..
# దేశంలోనే తొలి ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్

అమరావతి : ఏపీ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు. అమెరికా-జపాన్ దేశాలకు చెందిన ప్రొటీరియల్ అనే సంయుక్త సంస్థ ఈ ప్రాజెక్టును తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో స్థాపించనుంది. రూ.1350 కోట్ల భారీ పెట్టుబడితో 'మెట్‌గ్లాస్ ఇండియా' పేరుతో ఈ ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ స్టీల్ ప్లాంట్‌ను ప్రొటీరియల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ అత్యాధునిక జపాన్ టెక్నాలజీని ఉపయోగించి అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలిదశలో ఏటా 30 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభిస్తామని ప్రొటీరియల్ సంస్థ సీఈవో శాన్‌స్టాక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాల వల్లే తాము ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్టీల్ ప్లాంట్ రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని భావిస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో స్పీకర్‌ను
# కలిసిన మల్లు భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అయ్యన్నపాత్రుడిని కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహానికి రావాల్సిందిగా భట్టి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం వారు కాసేపు ముచ్చటించుకున్నారు. కాగా, మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టివిక్రమార్క తనయుడి వివాహం జరగనుంది. అంతకుముందు, ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం మల్లు భట్టివిక్రమార్క బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం భట్టివిక్రమార్కకు పండితులు వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. నిధులు విడుదల చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్‌ను మించిపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.


# బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి

ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని విమర్శించారు. నగరంలో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని, వర్షపు నీటి కాలువల్లో పూడిక తీయకుండానే కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను

బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను" అని తన ప్రకటనలో పేర్కొన్నారు.

# న్యాయవ్యవస్థపై దాడి





న్యాయవ్యవస్థపై దుమ్మెత్తి పోసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన దుందుడుకు ప్రయత్నం బెడిసికొట్టింది. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థలో ఙణ. ఈ వివాదాస్పద అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు చేపట్టి కేంద్రానికి తలంటు పోసింది. నిన్న గురువారం విచారణ సందర్భంగా ధర్మాసనం దీని వెనుక 'లోతైన కుట్ర' ఉందని తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. చిరు ప్రాయంలోని విద్యార్థుల మెదళ్లలోకి ఇలాంటి అపోహలతో కూడిన తప్పుడు అభిప్రాయాలను ఎక్కించడం శుద్ధ తప్పని సర్వోన్నత న్యాయస్థానం కేంద్రాన్ని ఉతికి ఆరేయడం గమనార్హం. కోర్టు కోపాగ్నిని చల్లార్చేందుకు ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. సొలిసిటర్ జనరల్ ద్వారా బేషరతు క్షమాపణలు చెప్పించింది. పుస్తకాల పంపిణీ ఆపేస్తామని హామీ ఇచ్చింది. అయినా కోర్టు శాంతించలేదు. ఆ పాఠమున్న పుస్తకాన్ని నిషేధించింది. ఏ రూపంలోనూ దానిని పంపిణీ చేయరాదని ఆదేశించింది. రెండు వారాల్లోగా ఈ ఆదేశాల అమలుపై నివేదిక సమర్పించాలని గడువు కూడా విధించింది. ఈ వ్యవహారాన్ని దేశం ముందుకు తేవడంలో మీడియా నిర్వహించిన పాత్రను ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకంగా ప్రశంసించడం విశేషం. ఇదేదో కింది స్థాయి వ్యక్తులు యథాలాపంగా చేసిన మామూలు పొరపాటు కానేకాదు. ఇదంతా పైనున్న 'పెద్దల' ఆశీస్సులతో, వారి కనుసన్నల్లోనే జరిగిందనేది నూటికి నూరుపాళ్లు వాస్తవం. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాలను కేంద్ర పాలకులు ఇష్టారాజ్యంగా మారుస్తుండటం మొదటినుంచీ జరుగుతున్నది. పాఠ్యపుస్తకాల్లోని చరిత్రను తనకు నచ్చిన చట్రంలో ఇరికించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు గతంలో తీవ్ర విమర్శల పాలయ్యాయి. ఇప్పుడు న్యాయవ్యవస్థపై అవే పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకోవడం విస్మయం కలిగిస్తున్నది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలను ఒకటొకటిగా అదుపులోకి తెచ్చుకునేందుకు తదేక దీక్షగా ప్రయత్నిస్తూనే ఉంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన రాజకీయ అవసరాలకు వాడుకోవడంలో ఆరితేరింది. ఎన్నికల సంఘాన్ని తన జేబుసంస్థగా మార్చుకొని ఆడిస్తున్నది. ఈ తరహా సొంత ఎజెండాలో భాగంగానే న్యాయవ్యవస్థపై నిరంతరం దాడి చేస్తున్నది. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వంటి బీజేపీ కీలక నేతలు అప్పుడప్పుడు న్యాయవ్యవస్థపై కంటగింపు వ్యాఖ్యలు చేయడం చూస్తున్నాం. న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడుతూ వస్తున్న కొలీజియం వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని కేంద్రం గతంలో స్కెచ్ వేసింది. న్యాయ నియామకాలను గుప్పిట్లో పెట్టుకునేందుకు 'కేంద్ర న్యాయ నియామకాల కమిషన్' (ఎన్‌జాక్) చట్టాన్ని తెచ్చింది. దానిని సర్వోన్నత న్యాయస్థానం రద్దుచేసి, రాజకీయ జోక్యాన్ని ఆమడదూరానికి తరమడంతో బీజేపీ దూకుడుకు కళ్లెం పడింది. ఆ అమీతుమీ తర్వాత కూడా బీజేపీ నేతలు వంకర మాటలు మానలేదు. సుప్రీంకోర్టు తన విశేష అధికారాలను 'ఆటంబాంబుల్లా' వినియోగించుకుంటున్నదని వ్యాఖ్యానించడం న్యాయవ్యవస్థ పట్ల వారి అయిష్టతను తేటపరుస్తున్నది. ఆధునిక ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే గీటురాయి. ఆ రాజ్యాంగం అమలు బాధ్యత కార్యనిర్వాహక వర్గానిది, అంటే ప్రభుత్వానిది. అది సరిగా అమలవుతున్నదో లేదో ముల్లుగర్రతో పొడిచి గుర్తు చేయడం న్యాయవ్యవస్థ గురుతర బాధ్యత. ఈ బాధ్యత విషయంలో అమెరికా సుప్రీంకోర్టు తన సత్తా చాటడం ఇటీవలే మనం చూశాం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధిస్తున్న సుంకాలు చెల్లవని తీర్పు చెప్పి రాజ్యాంగబద్ధ పాలనకు అండగా నిలిచింది. అత్యంత శక్తిమంతుడనే ఒక అగ్రరాజ్యం సర్వాధినేతను న్యాయవ్యవస్థ ఎలా దారికి తెచ్చిందనేందుకు ఇదొక ప్రబలమైన ఉదాహరణ. పాలకులు న్యాయవ్యవస్థను అడ్డంకిగా చూడటం ప్రపంచ చరిత్రలో కొత్తకాదు. వారి నిరంకుశ, ప్రజావ్యతిరేక విధానాలకు న్యాయవ్యవస్థ ముకుతాడు వేస్తుంది మరి. అందువల్ల బలమైన, స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన న్యాయవ్యవస్థ భారత ప్రజాస్వామ్యానికి తప్పనిసరి అని చెప్పక తప్పదు.

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట - రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్

మొదటి పేజి తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. జాతీయ జీడీపీలో 10



శాతం వాటా మన రాష్ట్రానిదే : "వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం. ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతుంది.

# రాష్ట్రానికి మరో కీలక కంపెనీ – తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి

మొదటి పేజి తరువాయి

ఇందులో కొన్ని కార్యరూపం దాల్చాయి. మరికొన్నింటికి అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ రోజు జపాన్ -అమెరికా సంయుక్త సంస్థ ప్రొటీరియల్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించాయి. రాష్ట్రంలో మరో కీలక కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్ ప్రకటించింది. మెట్ గ్లాస్ ఇండియా పేరుతో కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొటీరియల్ సంస్థ ప్రతినిధులు దిల్లీలో వెల్లడించారు. ఈ సంస్థ అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేయనుంది. రాష్ట్రానికి రానున్న మరో కీలక కంపెనీ - శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ కర్మాగారం ఏర్పాటు తొలిదశలో సుమారు 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 200 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ ఏడాది 2026 అక్టోబర్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు సంస్థ చైర్మన్ శాన్ స్టాక్ తెలిపారు. అధునాతన జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్లాంట్ లో ఉపయోగించనున్నట్లు చెప్పారు. తొలిదశలో ఏడాదికి 30 వేల టన్నుల సామర్థ్యంతో ప్లాంట్ పని చేస్తుందని వివరించారు. ప్లాంట్‌లో పని చేసేందుకు స్థానిక యువతకు ఎక్కువ అవకాశం ఇస్తామని, ఇందుకు పలువురిని ఎంపిక చేసి వారికి జపాన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. "శ్రీసిటీలో స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నాం. మెట్ గ్లాస్ ఇండియా పేరుతో ఏర్పాటు చేస్తాం. అధునాతన జపాన్ టెక్నాలజీని వాడనున్నాం. అల్లాయ్ రిబ్బన్ ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. తొలిదశలో ప్లాంట్ ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనుంది. అక్టోబర్ నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తాం." - శాన్ స్టాక్, ప్రొటీరియల్ సంస్థ చైర్మన్ దాదాపు 200 వందల మందికి తొలి దశలోనే ఉద్యోగాలు కల్పించడంతో పాటుగా వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చిన అనంతరం ఉద్యోగాలు కల్పించనున్నారు. తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ మరోసారి వేదిక కానుంది. మరోవైపు గత ఏడాది తిరుపతి జిల్లా శ్రీ సిటీలో డైకిన్ మూడో ప్లాంట్ నిర్మాణంతో ఏడాదికి 50 లక్షల ఏసీలను ఉత్పత్తి చేయనున్నామని డైకిన్ సంస్థ దక్షిణ ప్రాంత వైస్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ కుటుంబరావు తెలిపారు. ఏపీలో ఇప్పటికే 2 ప్లాంట్లను ఏర్పాటు చేశారని, మూడోది ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో డైకిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. మూడో ప్లాంట్ నిర్మాణంలో భాగంగా రూ.2,500 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నామని అన్నారు.రాష్ట్రంలో యువతకు 5 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మూడు ప్లాంట్లతో కలిపి ఏటా 50 లక్షల ఏసీలను




ఉత్పత్తి చేస్తామన్నారు. వీటిల్లో 15 నుంచి 20 లక్షల ఏసీలను విదేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణనిచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటామని చెప్పారు. కొత్తగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. తడ చుట్టుపక్కల ఉన్న మహిళలకు తర్ఫీదు ఇచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై ఉన్న నమ్మకం, కంపెనీలకు అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నామని నిమ్మగడ్డ కుటుంబరావు వెల్లడించారు.

# దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

మొదటి పేజి తరువాయి



సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మరోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు. "బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి. సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు. దేశ నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతీ బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక అడుగు అవుతుంది. మన ముందు ఉన్న ఆ పెద్ద లక్ష్యం ఏమిటంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావని. ప్రతీ సంస్కరణ, ప్రతీ మార్పు ఈ సుదీర్ఘ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే చేయాలి."

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

అదేవిధంగా, ఆర్థిక రంగం గురించి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చించారు. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడి చట్రాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. "విదేశీ పెట్టుబడి చట్రాన్ని సులభతరం చేస్తున్నాం. పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మరింత చురుగ్గా చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. బాండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి ప్రక్రియను సులభతరం చేస్తున్నాం. దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే బాండ్ మార్కెట్ సంస్కరణలను మనం చూడాలి. స్థిరమైన విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి మనం సరికొత్త సాధనాలను తీసుకురావాలి. ప్రభుత్వం, పరిశ్రమ, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య ఉమ్మడి వెంచర్‌గా స్పష్టమైన సంస్కరణ భాగస్వామ్య చార్టర్ ను అభివృద్ధి చేయాలి"

**నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

అదేవిధంగా పరిశ్రమలు నూతన ఉత్సాహంతో ముందుకు రావాలని ప్రధాని మోదీ కోరారు. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం కోసం 'రిఫార్మ్ పార్టనర్‌షిప్ చార్టర్' రూపొందించాలని ప్రధాని ప్రతిపాదించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పత్రం కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# దిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే- బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా'

మొదటి పేజి తరువాయి

తనతో పాటు ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, మరికొంతమందికి కోర్టు ఊరట ఇచ్చిందని తెలిపారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. "ఇది పూర్తిగా ఫేక్ కేసు. మా నిజాయతీపై మచ్చ వేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసింది" అంటూ కేజ్రీవాల్ మండిపడ్డారు.

### రాజకీయాల నుంచి తప్పుకుంటా!

తాను జీవితంలో సంపాదించుకున్నది ఒక్క నిజాయతీ, మంచి పేరు మాత్రమేనని, అదే లక్ష్యంగా చేసుకుని మోదీ, అమిత్ షా దాడి చేశారని ఆరోపించారు. "సీబీఐ, ఈడీ వంటి కేంద్ర సంస్థలను ఆయుధాలుగా ఉపయోగించి మమ్మల్ని జైలుకు పంపించారు. నా కుటుంబసభ్యులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా ప్రధానికి సవాల్ విసిరారు. "దిల్లీలో మీకు అంత ప్రజాదరణ ఉంటే వెంటనే ఎన్నికలు పెట్టండి. బీజేపీకి 10 సీట్లు కూడా రావు. అంతకంటే ఎక్కువ వస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటాను" అని స్పష్టం చేశారు.

### కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న బీజేపీ

కేజ్రీవాల్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దిల్లీ ప్రజల కోసం పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్లు నిర్మించిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని, ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్స్ వంటి సేవలు అందించామని గుర్తుచేశారు. "మేం అభివృద్ధి రాజకీయాలు చేశాం. కానీ బీజేపీ మాత్రం కేసులు, కక్షసాధింపు రాజకీయాలు చేస్తోంది" అని విమర్శించారు. దిల్లీలో కాలుష్యం, యమునా నది కాలుష్యం, దెబ్బతిన్న రోడ్లు వంటి సమస్యలపై కూడా ఆయన కేంద్రాన్ని నిలదీశారు. "మూడుకోట్ల మంది ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి మమ్మల్ని వేధిస్తున్నారు" అని అన్నారు. ఇక కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా కేజ్రీవాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీఐ విచారణలో లోపాలున్నాయని కోర్టే వ్యాఖ్యానించిందని చెప్పారు. ఇదే విషయంపై సీబీఐ పనితీరును ప్రశ్నించారు. అదేవిధంగా ఈడీ కేసుల్లోనూ ఊరట కోసం కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

### ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది: కేజ్రీవాల్

"దేశ ప్రజలకు మోదీ, అమిత్ షా క్షమాపణలు చెప్పాలి. ప్రజలు అధికారాన్ని అభివృద్ధి కోసం ఇచ్చారు గానీ, ప్రతీకార రాజకీయాల కోసం కాదు" అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ ఎప్పుడూ ప్రజల మేలు కోసం పనిచేస్తుందని, మాకంటే బాగా పనిచేయాలని బీజేపీని కోరుతున్నామని చెప్పారు. "ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది. ప్రజలు మా నిజాయతీని గుర్తిస్తారు. మేం దిల్లీ అభివృద్ధికే కట్టుబడి ఉంటాం" అని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

### కేసు ఏమిటంటే?

దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని, ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.

# వేలం బాట పట్టిన ప్రజాస్వామ్యం!

భారత ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు హక్కు. రాజ్యాంగ శిల్పి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన సార్వత్రిక వయోజన ఓటు హక్కు భారత సమాజానికి సమానత్వపు శక్తిని ఇచ్చింది. ఒక పేదవాడి ఓటు, ఒక కోటీశ్వరుడి ఓటుతో సమానమని చెప్పిన వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం అయింది. అయితే, ఆ పవిత్ర హక్కు నేడు కొన్ని ప్రాంతాల్లో చిల్లర లావాదేవీగా మారిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.. ఎన్నికల సమయం రాగానే ఓటర్ స్లిప్పులను తీసుకుని, ఎక్కువ డబ్బు ఇచ్చిన అభ్యర్థిని గెలిపించడం, తక్కువ ఇచ్చిన వాడిని ఓడించడం వంటి ప్రవర్తనలు ప్రజాస్వామ్య ఆత్మను దెబ్బతీస్తున్నాయి..

ప్రజాస్వామ్యం వేలం వ్యవస్థగా మారితే..

'పని, సేవకు విలువ లేకుండా డబ్బుకే విలువ పెరిగింది' అనే వేదన వెనుక వాస్తవం ఉంది. గ్రామ సర్పంచ్ నుంచి ప్రధాన మంత్రి వరకు ప్రతి పదవికీ కోట్లలో 'మినిమం ధర' నిర్ణయించి, ఎన్నికల బదులు వేలం పాటలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే వ్యంగ్య ప్రతిపాదన అసలు సమస్యను బలంగా చూపిస్తుంది. ఈ ఆలోచనలో వ్యంగ్యం ఉన్నా, దాని వెనుక దాగి ఉన్న అసహనం గంభీరమైనది. ప్రజాస్వామ్యం వేలం వ్యవస్థగా మారితే, గెలిచినవాడు పెట్టుబడిని వసూలు చేసుకు నేందుకు అధికారాన్ని వాడుకుంటాడు.. ఓడినవాడు అప్పులపాలు అవుతాడు. ప్రజా సేవ లక్ష్యం కాకుండా డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతుంది.

డబ్బుల వసూళ్లలో సమానత్వం!

ఎన్నికల సమయంలో కనిపించే మద్యం, విందులు, డబ్బుల పంపిణీ, మైకుల మోతలు ప్రజల నైతిక స్థితిని కూడా ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.. ఎన్నికల షెడ్యూల్ రాకముందు సాధారణ భారతీయుడిలా ఉన్న ఓటరు, షెడ్యూల్ రాగానే డబ్బు కోసం పాశవికంగా మారిపోతాడనే వ్యాఖ్య అతిశయోక్తి అయినా, పరిస్థితి ఆ దిశగా సాగుతోందనే సంకేతాన్ని ఇస్తుంది. అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా పాల్గొనడం సామాజిక విలువల క్షీణతను సూచిస్తుంది.

### ప్రజాస్వామ్యానికి పూర్తి సమాధి!

అయితే, ఈ సమస్యకు పరిష్కారం ఎన్నికలను రద్దు చేసి వేలం పాటలు పెట్టడమా! అసలు అది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా సమాధి చేయడమే అవుతుంది. ప్రజల చేతుల్లోని హక్కును తీసివేసి, పెట్టుబడిదారుల పాలనకు అప్పగిస్తే అది రాజ్యాంగ విరుద్ధమే కాక, సామాజిక అసమానతలను మరింత పెంచుతుంది. సంక్షేమ పథకాలను ఎత్తివేసి, 'నాకు ఇల్లు కావాలి, నాకు పెన్షన్ కావాలి' అని అడిగే హక్కును లేకుండా చేయాలనే ఆలోచన ప్రజల్ని పౌరుల నుంచి కేవలం పన్ను చెల్లింపుదారులుగా మార్చేస్తుంది. ప్రజాస్వామ్యం వ్యాపార రీతిలో వేలం పాటలతో నడవాల్సిన సంస్థ కాదు. అది ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న రాజకీయంగా సేవే లక్ష్యంగా పెట్టుకున్న వ్యవస్థ.

### తాకట్టులో భవిష్యత్తు

ఇక్కడ అసలు ప్రశ్న.. డబ్బు ఎందుకు గెలుస్తోందని? మొదటిగా, ఎన్నికల ఖర్చులు అమితంగా పెరిగాయి. రెండవది, పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేసే విధానం లోపభూయిష్టం. మూడవది, ఓటర్లలో రాజకీయ అవగాహన లోపం. ఐదేళ్ల భవిష్యత్తును కొన్ని వేల రూపాయలకు తాకట్టు పెట్టడం వల్ల వచ్చే దీర్ఘకాలిక నష్టాన్ని చాలామంది అంచనా వేయలేకపోతున్నారు.. గెలిచిన అభ్యర్థి ఖర్చు పెట్టిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఒత్తిడిలో అవినీతి దారిలో నడుస్తాడు. ఓడినవాడు అప్పుల్లో కూరుకుపోతాడు. చివరికి సమాజమే నష్టపోతుంది. అందువల్ల సమస్య ఓటులో కాదు.. ఓటు వినియోగంలో ఉంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ఎన్నికల సంస్కరణలు అవసరం. ఓటు అమ్ముకోవడం సామాజిక అపఖ్యాతిగా మారాలి.. మంచి వారిని గెలిపించడం సమాజ గౌరవంగా చైతన్యంతో ఓటరు ముందుగా మారాలి.

వార్త నిర్భయం

శనివారం, ఫిబ్రవరి 28,2026

# గొల్ల కురుమల పండుగకు రక్షణ ఇవ్వవలసిన వ్యవస్థ సరిగా లేదు

**కుమ్మెర గట్టు పైన నిలిచిన మల్లన్న**

**రెండు నెలల పాప ఇప్పటివరకు న్యాయం జరగలేదు**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27( వార్త నిర్భయం )

నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన రెండు నెలల పాప చనిపోవడం చాలా బాధాకరమైన విషయం మరీ ముఖ్యముగాఈ కుమ్మెర గట్టు పై నిలిచిన మల్లన్న స్వామి గుడిని రాజకీయంగ పెత్తందారులు చాలా మోసం చేస్తున్నారుముందు చూపు లేక శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతరకు సంబంధించిన అధికారులు అంతా తన స్వార్థాల కోసం తప్ప గుడికి ఎలాంటి ప్రయోజనంలేదు.తమ తమ రాజకీయాల స్వార్థాల కోసమే సరైన అధికారులు లేక ఈ ఘటన జరిగినది గొల్ల కురుమల పండుగకు రక్షణ ఇవ్వవలసిన వ్యవస్థ సరిగ్గా లేదు అక్కడ చుట్టుపక్కన ఉన్న గ్రామాల ప్రజలు 15000 నుండి20 000 వేల జనానికి ఆ జనసంధానములో వారికి సరైనత్రాగునీటి వసతి కూడా కల్పించలేదు. ఇంత పెద్ద సంఖ్యలో వచ్చినప్పుడు అక్కడ చేయవలసిన పని ఒక కలెక్టర్ స్థాయి నుంచి కింది స్థాయి వరకు ముందు చూపు లేదు. కుమ్మెర గట్టు మల్లన్న స్వామి దగ్గర హైమాక్స్ లైట్లు ఎందుకు వేయలేదు . మల్లన్న గుడికి ఎదురుగా రద్దీగా ఉండే జనసంధానములో సీసీ కెమెరాలు ఎందుకు ఏర్పాటు చేయలేదు. వచ్చే ప్రజలకు భక్తులకు సరైన సదుపాయాలు ఎందుకు అక్కడ లేవు.. శ్రీ మల్లన్న జాతరలో మత్తు లిక్కర్ ఓజదిలిక్వర్ కు ఎక్కువ ధరలో అమ్ముకోవడానికి ఎందుకు అనుమతి ఇచ్చారు. మాంసకృతులకుమటన్. చికెన్ సెంటర్లకు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు. చికెన్ మటన్ సెంటర్ల దగ్గర ఆకర్షించే పెద్ద పెద్ద వీధి బల్బులు ఎందుకు వేశారు ఎవరి ప్రయోజనం కోసం. మరి వీటిపై దృష్టి సాధించకుండా ఈరోజు ఒక కల్తీ రాజకీయం రణరంగంగా మార్చి మా శ్రీ మల్లికార్జున స్వామివారికి అపనిందనాలు తీసుకువచ్చారు. పసుపు బండారుతో డోల్లతో తాళాలతోచేయవలసిన కార్యక్రమాలు. మా గొల్ల కురుమలు భక్తి భావంతో మనస్ఫూర్తిగా చేసుకునే మా కుమ్మెర గట్టు మల్లన్న జాతర అని అదో రకముగా దెబ్బతీసినారు. ఈ వేలం



వేలం వేసిన పెత్తందారులపై ఈ డబ్బు ఎక్కడ ఖర్చు పెట్టారు ఎవరి ఆధీనంలో ఉంది అని ఎప్పుడైనా ఎవరైనా ఇంక్వైరీ చేశారా.లక్షలాది కానుకలు వచ్చిన వీటిపై స్పందన ఎందుకు లేదు రాజకీయాలు అన్ని కలిసి మా మల్లన్న గుడ.భక్తులను ఇతర ప్రాంతాల వారిని భయభ్రాంతులను చేయటం సరికాదు ఆ దుర్ఘటన రోజు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్కడ పోలీస్ వ్యవస్థ వారు ఉండి ఉంటే ఇంత పెద్ద దుర్ఘటన జరగకపోవచ్చు ఆలోచించండి

# న్యాయవాదులకు రక్షణ కరువైంది.

**న్యాయవాదుల రిలే దీక్షలకు మద్దతు ఇచ్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 27 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రంలో గత నాలుగు రోజులుగా న్యాయవాదులు తమ రక్షణ కోసం చట్టం కావాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో పెడధోరణుల వల్ల న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతుందని వారి రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఎటువంటి కేసునైనా నేను వాదించను అనే హక్కు న్యాయవాదికి లేదని కక్షిధారునికి న్యాయం చేయడమే న్యాయవాది వృత్తి ధర్మమని అంతమాత్రాన కక్ష్య పెంచుకొని దాడులు చేయడం అవివేకమని ఆయనపేర్కొన్నారు.సమాజ నడవడిక ఎట్లా ఉన్నా యువ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదుల సలహాలతో న్యాయాన్ని నిలబెట్టాలని అన్నారు.వృత్తిలో ఈర్ష్య దేశాలు వదలి తమ ప్రవీణ్యతతో



మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి మా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.

# యూరియా కొరతపై రైతుల ఆందోళన జానకంపేట్‌లో సొసైటీ ఎదుట నిరసన






ఎడపల్లి ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో యూరియా కొరత సమస్య తీవ్రరూపం దాల్చింది. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం పరిధిలో ఉన్న ఈ గ్రామంలో రైతులు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు భారీగా చేరుకుని నిరసన చేపట్టారు. సరైన సమయంలో యూరియా అందక పోవడం వల్ల పంటలు నష్టపోతున్నామని,, దిగుబడులు తగ్గిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం ఎరువుల గిడ్డంగికి తాళం వేసి తమ నిరసనను వ్యక్తపరిచారు.రైతుల ఆందోళన ప్రకారం, ప్రస్తుత యూరియా కేటాయింపు విధానం స్థానిక రైతులకు అనుకూలంగా లేదని ఆరోపిస్తూ, గ్రామ అవసరాలను పరిగణలోకి తీసుకోకుండా ఇతర ప్రాంతాల రైతులకు అధిక కేటాయింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముందుగా జానకంపేట్ గ్రామ రైతుల అవసరాలను గుర్తించి యూరియా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తూ, పంటల కీలక దశలో ఎరువుల కొరత తీవ్ర నష్టానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ బుకింగ్ విధానం కూడా సమస్యగా మారిందని రైతులు తెలిపారు. చాలామందికి డిజిటల్ విధానంపై అవగాహన లేకపోవడంతో సమయానికి యూరియా పొందలేకపోతున్నారని చెప్పారు. గతంలో ఉన్న ప్రత్యక్ష పంపిణీ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. అవసరమైన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరఫరా ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అధికారుల హామీతో రైతులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

# మార్చి 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మీటర్ రీడింగ్ నిలిపివేత.

**కార్మికుల సమ్మె నోటీసు.**

రాష్ట్ర సహాయ కార్యదర్శి సుంకరి వేణు తమ సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని, మార్చి 1 నుండి బిల్లింగ్ పనులు పూర్తిగా నిలిపివేస్తామని వనపర్తి జిల్లా విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుంకరి వేణు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ తమ చిరకాల సమస్యల పరిష్కారం కోసం పోరాట బాట పట్టింది. మార్చి 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా 'స్పాట్ బిల్లింగ్' పనులను బంద్ చేస్తున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు వనపర్తి జిల్లా విద్యుత్ మీటర్ రీడర్స్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేస్తూ, తమ నిరసనకు మద్దతు తెలుపుతూ శుక్రవారం వనపర్తి డి ఈ శ్రీనివాసులు కి వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి సుంకరి వేణు. మాట్లాడుతూ .టీజిఎస్పిడిసి పరిధిలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు నెలకు ₹20,000 నుండి ₹25,000 వరకు వేతనం అందుతుండగా, టీజిఎస్పిడిసి పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో కేవలం ₹4,000, పట్టణాల్లో ₹,000 మాత్రమే ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో నెలకు 16వ తేదీ వరకు ఉన్న బిల్లింగ్ గడువును, ఇప్పుడు 6వ తేదీ లోపు పూర్తి చేయాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తోందని, దీనివల్ల కార్మికులపై భారం పెరిగి వేతనాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. గత 25 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ సేవలను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేటీకరణపై అభ్యంతరం, కోటి సర్వీసులకు పైగా ఉన్న మీటర్ రీడింగ్ పనుల్లో 50% ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడంపై కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్కువ జీతంతో కుటుంబ పోషణ భారంగా



మారింది. ప్రభుత్వ సంస్థ ద్వారా మాకు ఏదో ఒక రోజు మేలు జరుగుతుందని ఇన్నాళ్లూ ఎదురుచూశాం. కానీ పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి" అని వనపర్తి జిల్లా అధ్యక్షుడు యూం.డి. మాసూమ్, కార్యదర్శి సంపత్ కుమార్ మరియు కోశాధికారి దశరథం, సురేష్ ,వేణు, శ్రీనివాసులు , యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సి ఓ సరస్వతి బాయ్ ని వెంటనే బదిలీ చేయాలి.

**మున్సిపల్ కమిషనర్ ను కోరిన ఆర్పీలు.**

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 27 (వార్త నిర్భయం)

వనపర్తి మున్సిపల్ కేంద్రంలో అనేకమంది ఆర్పీలను మానసికంగా వేధిస్తున్న సిఓ సరస్వతి బాయ్ ని వెంటనే బదిలీ చేయాలని ఆర్పీలు వనపర్తి మున్సిపల్ కమిషనర్ను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు కలిసిన ఆర్పీలు సిఓ సరస్వతి వారిపై ఫిర్యాదు చేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత కొంతకాలంగా సివో సరస్వతి 2,5, 14,15,18,19,22వ వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్పీలను విధి నిర్వహణలో తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య పరిస్థితుల్లో ఆర్పీలు ఆసుపత్రికి వెళ్లిన శుభ కార్యక్రమాలకు వెళ్లిన, చివరికి చావు బతుకులకు వెళ్లిన కూడా తన అనుమతి తీసుకోవాలని ముఖం జారీ చేస్తుందని మొరపెట్టుకున్నారు. చావు దగ్గర ఉంటే సెల్ఫీ దిగి ఫోటో పంపించాలని, ఆసుపత్రులకు వెళితే ఆసుపత్రి బిల్లులు చూపించాలని తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని వివరించారు. తోటి అధికారులతో మాట్లాడితే కూడా అక్రమ సంబంధాలు అంటగడుతుందని సీఈఓ సరస్వతి భాయ్ వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యారని బోరున విలపించారు. సీఈఓ సరస్వతి



వేధింపులు తట్టుకోలేక చాలామందికి బీపీ షుగర్ వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని తెలిపారు. ఆర్పీల ఆత్మగౌరవాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న సిఓ సర్వస్థితి బాయిని తక్షణమే ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని కమిషనర్ వెంకటేశ్వర్లును కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం మదన్, మెకానిక్ శీను ఆర్ పి లకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గంధం సరస్వతి, శ్రీలక్ష్మి, బషీరాబేగం, ఖాతూన్, ముంత జయమ్మ, సువర్ణ, శిరీష, వాణి, కమలమ్మ, సాజిదా బేగం, రసీదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## రైతుల యొక్క పేదల కన్నీరు ఈ సర్కారు మంచిది కాదు

## 6వ రోజు చేరుకున్న రిజర్వాయర్ ధర్నా రైతులకు ఏం న్యాయం చేస్తున్నారు



ఏదుల ఫిబ్రవరి 27( వార్త నిర్భయం )

ఏదుల మండలంలో జరుగుతున్న గొల్లపల్లి చిరుకపల్లి రిజర్వాయర్ కాంగ్రెస్ నాయకులారా మీ నిర్ణయం ఏంటి.మీకు రిజర్వాయర్ కావాలా రైతుల ఆత్మ గౌరవం కావాలా. జెండాలు పక్కన పెట్టి గౌరవనీయులు పెద్దలు ప్రజా నాయకులు గొల్లపల్లి చీరకపల్లి చెన్నారం ఏదుల తలుపునూరు రేవెల్లి గ్రామాల ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులకు మనవి చేయునది ఏమనగా ఈరోజుకు 60 రోజులు అయినది గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్కు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్నట్లు మీకందరికీ తెలుసు.కానీ ఎమ్మెల్యే దగ్గర మీరు ఏం చేస్తున్నారు మీరు ఎందుకు మాట్లాడటం లేదు.పెద్దపెద్ద బ్యానర్లు కట్టి ఫోటోలు పెట్టుకుంటే ఈ రైతులకు ఏం న్యాయం జరుగుతుంది .ఒక్కసారి ఆలోచించండి మీరు ఎమ్మెల్యే దగ్గర ఈ రైతుల కోసం పోరాటం చేయాలి. మీరు ముందు చూపుతో ఆలోచన చేయండి త్వరగా నిర్ణయం తీసుకోండి మీరందరూ ఐక్యంగా కలిస్తే ఎమ్మెల్యే మనకు మాట ఇస్తాడు కావున దీనిపైన మీరు కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఆలోచన చేసి రిజర్వాయర్కు వ్యతిరేకంగా పోరాటం చేయాలి అఖిలపక్ష కమిటీకి మీరు మద్దతు ఇవ్వాలి రాబోయే కాలం ఎండాకాలం చాలా తీవ్రంగా ఉంటది మీరు ముందుచూపుతో ఎమ్మెల్యేతో కలిసి రైతులకు న్యాయం చేయాలి ధర్నా 60 రోజుల నుండి చేస్తున్నారంటే ఇది అంతా ఆషామాషీ కాదు మీరు పార్టీలకు అతీతంగా రిజర్వాయర్ వద్దని మనం మన రైతులకు మద్దతుగా పోరాడాలి.ఈ విషయం పై మీ నిర్ణయాన్ని త్వరగా బయటపెట్టి మీరు సహకరించాలని కోరుకుంటున్నాము.

## లంగాడాపూర్ లోని శివాలయం యొక్క ప్రథమ వార్షికోత్సవం



బోధన్ రూరల్ ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని లంగాడాపూర్ గ్రామంలోని శివాలయం యొక్క ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు నిర్వహించారు ఈ సందర్భంగా గంగా శంకర్ మాట్లాడుతూ ఈరోజుకు మా ఊరిలో శివాలయం ప్రతిష్టించి సంవత్సరం కావాల్సింది కావున గ్రామస్తులందరము కలిసి శివాలయం యొక్క వార్షికోత్సవం నిర్వహించాము వార్షికోత్సవంలో భాగంగా యజ్ఞము నిర్వహించి ఆ శివునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు కార్యదర్శి గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేశారు.

## పింఛన్దారులను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



బోధన్ పట్టణం ఫిబ్రవరి 27 వార్త నిర్భయం:

చేయూత పింఛన్లను పెంచుతానని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పి నేటికీ రెండు సంవత్సరాలు గడిచిన పింఛలను పెంచకపోవడం అనేది బాధాకరం. పింఛన్లను పెంచలేని చేతకాని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. చేయూత పింఛన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పెంచాలని లేనిపక్షంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నాం. చేయూత పింఛన్లని విడతల వారీగా కాకుండా ఒకేసారి అందరికీ పింఛన్లను పెంచాలని, కొత్త పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

## డోకూర్ జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



దేవరకద్ర ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : – విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ దేవరకద్ర మండల పరిధిలోని డోకుర్ గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దేవరకద్ర మండల పరిధిలోని డోకూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవా న్నీ ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం గా హరిప్రియ, సర్పంచ్ గా మహాదేవి డిఈఓ గా తేజస్విని, ఎంఈఓ గా పరశురాం, ఎస్ ఎం సి చైర్మన్ గా బి సింధుజ, మిగతా విద్యార్థులు టీచర్స్ గా విధులు నిర్వహించారు. పాఠశాల ఎంఈఓ హెచ్‌ఎం బలరాం పాఠశాలను సందర్శించి చిన్నారులను అభినందించారు. ఇట్టి కార్యక్రమం పాఠశాల హెచ్‌ఎం బలరాం, పాఠశాల ఉపాధ్యాయలు శ్రీపాల్ రెడ్డి, చందన, సునీత, మాధురి సుందర్ కుమార్ జయ కుమార్ లు, వారికి సూచనలు సలహాలు చేశారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## 10వార్డ్ కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి

దేవరకద్ర ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : – పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని దేవరకద్ర మునిసిపాలిటీ లోని 10 వ వార్డు కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీలో పరిధిలో బలుసుపల్లి10వ వార్డ్ లోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ అరుణా చంద్రమౌళి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ను అంగన్వాడి టీచర్స్ సూపర్వైజర్ గీతాలను మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్ వైజర్ గీత, బలుసు పల్లి అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, అంజమ్మ, మండల అంగన్వాడీ టీచర్స్, పాల్గొన్నారు.



# కుబేర నిందితులని అరెస్టు చేయాలని

### జిల్లా ఎస్పీ కుమ్మెర సర్పంచ్ వినతి పత్రం





నాగర్ కర్నూల్ ఫిబ్రవరి( వార్త నిర్భయం )

కుమ్మెర నిందితులను అరెస్ట్ చేయాలనీ జిల్లా ఎస్పీ కుమ్మెర సర్పంచ్ ను భర్తరఫ్ చేయాలనీ మరియు కుమ్మెర ఆలయాన్ని దేవాదాయ శాఖలో కలపాలని జిల్లా కలెక్టర్కు.కుమ్మెర బాధితుల న్యాయ పోరాట ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వినతి.ఇ రోజు కుమ్మెర బాధితుల న్యాయ పోరాట ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ని, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ని కలవడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ కుమ్మెర గ్రామ నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. 18వ తేదీ రోజు సంఘటన జరిగిన, నేడు 27వ తేదీ ఐనా నేటికి నిందితులు దొరకకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ప్రధాన ఛానల్ల జర్నలిస్టులను అరెస్ట్ చేసే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు, గ్రామానికి చెందిన వాళ్ళు దొరకక పోవడం ఏంటని విమర్శించారు. నిందితులు ఎక్కడున్న వారినీ అరెస్ట్ చేసి పోలీసులు తమ చిత్తశుద్ధినీ నిరూపించుకోవాలనీ కోరారు. అట్లాగే జిల్లా కలెక్టర్ గొడవకు ప్రధాన కారణమైన ఆలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయాలనీ కోరారు. ఎందుకంటే ప్రభుత్వ ఆదీనంలో ఉంటే పేద ప్రజలకు దైవ దర్శనం కోసం ఆధిపత్య కులాల వారితో ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొన్నారు. అట్లాగే జాతర ద్వారా వస్తున్న ఆదాయాన్ని ప్రభుత్వ గ్రామ పంచాయతీ అకౌంట్లో జమ చేయకుండా ఉంటున్న సర్పంచ్ తూకారం రెడ్డిపై నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ పదవి నుండి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బోనాసి రాంచందర్ అడ్వకేట్ కన్వీనర్లు ఆర్. శ్రీను, కొళ్ళ శివ, శివశంకర్ యాదవ్, కరిగళ్ళ దశరథం, పృథ్వీరాజు, తుప్పల రాజు, పరుశరామ్, శాలిశ్వర్, అంతటి కాశన్న, నాగపూరి మధు, పొదిల రామయ్య, అశోక్, కొత్ర దినేష్, నవీన్, మద్దిలేటి హర్ష, కళ్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉషశ్రీ విద్యానికేతన్ లో చిన్నారుల దౌర్జన్యం ఆరోపణలు పాఠశాల భద్రతా లోపాలు బహిర్గతం ఫీజుల కోసం బాలలపై మానసిక హింస తల్లిదండ్రుల ఆగ్రహం






రెంజల్ ఫిబ్రవరి 27 వార్త నిర్భయం :నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం పరిధిలోని శాటపూర్‌బొర్గం గ్రామాల శివారులో కొనసాగుతున్న ఉషశ్రీ విద్యానికేతన్ పాఠశాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫీజుల వసూళ్ల పేరుతో ాఖ+, ఖఖ+, ప్రాథమిక తరగతుల చిన్నారులపై అమానుష శిక్షలు విధిస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులను నిలబెట్టి అవమానించడం, క్రమశిక్షణ పేరుతో మానసిక ఒత్తిడి కలిగించడం వంటి చర్యలు విద్యా హక్కుల ఉల్లంఘన కింద పరిగణించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.భద్రతా ప్రమాణాలు ఎక్కడ?పాఠశాలలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. పగుళ్ల గోడలు ఉన్న తరగతి గదులు, ప్రహరీ గోడ లేకుండా పంట పొలాల మధ్య తరగతుల నిర్వహణతో విషపురుగుల ప్రమాదం, చెత్తతో నిండిన ప్రదేశంలో మధ్యాహ్న భోజన వసతులు, ఇలా చిన్నారుల ఆరోగ్యానికి ముప్పుగా ప్రమాదకరంగా మారిందని తల్లిదండ్రులు చెబుతున్నారు.పాఠశాల పక్కనే వ్యవసాయ భూములు ఉండటంతో పురుగుమందుల పిచికారీ ప్రభావం విద్యార్థులపై పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. సుమారు 200 మంది విద్యార్థులకు కేవలం రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉండటం, సిబ్బందికి అయితే పరధాల మధ్య మరుగుదొడ్లు తాత్కాలిక ఏర్పాట్లు చేయడం పరిస్థితి మరింత దారుణ తీవ్రతను తెలియజేస్తోంది.భూ వినియోగ అనుమతులపై సందేహాలు:ఇంకా గంభీర అంశం ఏమిటంటే, పాఠశాల నడుస్తున్న భూమి వ్యవసాయ కేటగిరీలో ఉండి అవసరమైన పద్ధతిలో భూమి అనుమతులు లేవనే సమాచారం వెలుగులోకి రావడం. చట్టబద్ధ అనుమతులు లేకుండా విద్యాసంస్థను నిర్వహించడం నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం?ఫిర్యాదులు వచ్చినప్పుడే చర్యలు తీసుకుంటామని అధికారుల వైఖరి విమర్శలకు గురవుతోంది. సంబంధిత శాఖలు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.తక్షణమే ఈ విద్యాసంస్థపై జిల్లా విద్యాశాఖ తక్షణ విచారణ జరిపి, భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు కూడా ఇలాంటి పాఠశాలల నుండి అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరుతూ, చిన్నారుల భద్రత, గౌరవం, ఆరోగ్యం ప్రతి విద్యాసంస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అనే విషయం మరవకూడదు అని తెలియచేస్తున్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు కొట్టివేత కవిత, కేజీవాల్, సిసోడియా తదితరులకు బిగ్ రిలీఫ్

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (వార్త నిర్భయం)

దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకు బిగ్ రిలీఫ్ దక్కింది. 2021-22 మధ్య జరిగిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీపై సీబీఐ చార్జిషీట్లో మెరిట్ లేదని రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసు ఎలా పెడతారని ప్రశ్నించింది. సీబీఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసును కొట్టేసింది. అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జితేందర్ సింగ్ తీర్పు వెలువరించారు. దర్యాప్తులో అభిప్రా యాలను ఎందుకు చేర్చలేదని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. ఎక్సైజ్ విధానంపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని సీబీఐ ఎలా పేర్కొనిందో స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. 'సౌత్ గ్రూప్' అనే పదాన్ని ప్రాసిక్యూషన్ ఉపయోగించడాన్ని న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. కేసు రికార్డులో ఆ పదానికి స్పష్టత, సరైన ఆధార ఆధారాలు లేవని పేర్కొంది.రాజకీయ దురుద్దేశంతోనే నాపై కేసు : కవితకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పందించారు. లిక్కర్ స్కాం కేసులో రాజకీయ దురుద్దే శంతోనే తనపై కేసు పెట్టారని అన్నారు. నిజం గెలిచిందని, కడిగిన ముత్యంలా బయటకు వచ్చానన్నారు. తనను ఐదు నెలల పాటు జైలులో పెట్టారని, విడుదలయ్యాక చాలా ఇబ్బంది పెట్టాలని చూశారని, తనకు అండగా నిలిచిన వారిని ఎన్నటికీ మరిచిపోనన్నారు.5నెలలు జైలులో కవితఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కల్వకుంట్ల కవితను 2024 మార్చి 15న ఈడీ





అరెస్టు చేసింది. అనంతరం కోర్టు ఆదేశాలతో తిహా ర్ జైలుకు తరలించారు. దాదాపుగా 5 నెలల జ్యుడీషియల్ కస్టడీ, అనారోగ్య సమస్యల అనంతరం సుప్రీంకోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేయడంతో 2024 ఆగస్టు 27న ఆమె జైలు నుంచి విడుదల య్యారు. సీఎం పదవిలో ఉన్నప్పుడే అరవింద్ కేజ్రివాల్ను కూడా 2024 మార్చి 21 ను ఈడీ అదుపులోకి తీసుకుంది. దాదాపు 6 నెలల పాటు తిహార్ జైలులో ఉన్నారు. ఆ తర్వాత 2024 సెప్టెంబ ర్లో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. తాజాగా కోర్టు ఇచ్చిన తీర్పుతో పూర్తి విముక్తి లభించింది. అయితే, అరవింద్ కేజ్ వాల్.. భారతదేశ చరిత్రలో అరెస్టు చేయబడిన మొదటి సిట్టింగ్ ముఖ్యమంత్రి అయ్యారు. కవిత, కేజీవాల్ అరెస్ట్ కంటే ముందే 2023 ఫిబ్రవరి 26న మద్యం కుంభకోణం కేసులో విచారణకు వెళ్లిన అప్పటి ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం తిహార్ జైలుకు తర లించారు. సిసోడియా 17 నెలల పాటు జైలు జీవితం నుంచి 2024 ఆగస్టు 9న సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆయన విడుదలయ్యారు.సత్యం గెలిచింది : కేజీవాల్ భావోద్వేగం కోర్టు తీర్పు అనంతరం అరవింద్ కేజీవాల్, మనీశ్ సిసోడియా భావోద్వేగా నికి లోనయ్యారు. కేజీవాల్ మాట్లాడు తూ.. తాను తప్పు చే యలేదని, తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. తాను సిసోడి యా సహా తమ పార్టీ నేతలు అంతా నిజా యితీపరులమని, సత్యం గెలిచిందని చెప్పారు. దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిపై పోరాడి ఎన్నికల్లో గెలవాలని కానీ ఇ లా కాదని అన్నారు. ఇది కేవలం ఎన్నికల స్టంట్ కోసమేనని ఆరోపించారు. తప్పుడు కేసులో జైలుకు పంపించారని, ఆరు నెలల పాటు జైలులో ఉంచారని కన్నీళ్లు పెట్టుకున్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు. ప్రపంచశాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు.

### ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మార్వో. మార్కెట్ చైర్మన్

ఆత్మకూరు ఫిబ్రవరి 27 (వార్త నిర్భయం)

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు శు క్రవారం రాత్రి ఆత్మకూరు పట్టణంలోని మదర్స మస్జిద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మౌలానా జియా ఉర్ రహ్మాన్ ఆధ్వర్యంలో ప్రపంచశాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అన్నదానం ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు వేలాదిగా పాల్గొన్నారూ. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చాంద్ పాషా , మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా , స్టార్ ఫ్రెండ్స్ నిర్వాహకులు ఇస్మాయిల్, ఫెరోజ్, రఫీ నవాజ్, సాదిక్, కరెంట్ ఇస్మాయిల్, మార్బుల్ సాధిక్, అజ్మాత్, ఖాదర్, షానవాజ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## రేవల్లి రోడ్డు ప్రమాదం దంపతులకు గాయాలు



ఏదుల ఫిబ్రవరి 27 (వార్త నిర్భయం )

ఏదుల మండలంలోని చీర్కపల్లి చెందిన పోతుల కేశవులు వనజ దంపతులు రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు బైకుపై మహబూబ్నగర్ వెళుతుండగా బుద్ధారం గండి వద్ద కారు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో కేశవులకు తల్లా గాయంతో పాటు కాలు ప్రాక్షరు అవ్వగా భార్య కూడా గయాలయ్యాయి స్థానికులు వెంటనే 108 లో వారిని మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై ఈ రాజకీయ నాయకులు వెంటనే స్పందించాలని ప్రజల యొక్క ఆవేదన

## కుబేర నిందితులని అరెస్టు చేయాలని

## జిల్లా ఎస్పీ కుమ్మెర సర్పంచ్ వినతి పత్రం

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27( వార్త నిర్భయం )

కుమ్మెర నిందితులను అరెస్ట్ చేయాలనీ జిల్లా ఎస్పీ కుమ్మెర సర్పంచ్ ను భర్తరఫ్ చేయాలనీ మరియు కుమ్మెర ఆలయాన్ని దేవాదాయ శాఖలో కలపాలని జిల్లా కలెక్టర్కు.కుమ్మెర బాధితుల న్యాయ పోరాట ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వినతి.ఇ రోజు కుమ్మెర బాధితుల న్యాయ పోరాట ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ని, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ని కలవడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ కుమ్మెర గ్రామ నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. 18వ తేదీ రోజు సంఘటన జరిగిన, నేడు 27వ తేదీ ఐనా నేటికి నిందితులు దొరకకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ప్రధాన ఛానల్ల జర్నలిస్టులను అరెస్ట్ చేసే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు, గ్రామానికి చెందిన వాళ్ళు దొరకక పోవడం ఏంటని విమర్శించారు. నిందితులు ఎక్కడున్న వారినీ అరెస్ట్ చేసి పోలీసులు తమ చిత్తశుద్ధినీ నిరూపించుకోవాలనీ కోరారు. అట్లాగే జిల్లా కలెక్టర్ గొడవకు ప్రధాన కారణమైన ఆలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయాలనీ కోరారు. ఎందుకంటే ప్రభుత్వ ఆదీనంలో ఉంటే పేద ప్రజలకు దైవ దర్శనం కోసం ఆధిపత్య కులాల వారితో ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొన్నారు. అట్లాగే జాతర ద్వారా వస్తున్న ఆదాయాన్ని ప్రభుత్వ గ్రామ పంచాయతీ అకౌంట్లో జమ చేయకుండా ఉంటున్న సర్పంచ్ తూకారం రెడ్డిపై నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ పదవి నుండి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బోనాసి రాంచందర్ అడ్వకేట్ కన్వీనర్లు ఆర్. శ్రీను, కొళ్ళ శివ, శివశంకర్ యాదవ్, కరిగళ్ళ దశరథం, పృథ్వీరాజు, తుప్పల రాజు, పరుశరామ్, శాలిశ్వర్, అంతటి కాశన్న, నాగపూరి మధు, పొదిల రామయ్య, అశోక్, కొత్ర దినేష్, నవీన్, మద్దిలేటి హర్ష, కళ్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు చదువే ఆయుధం

### ఒత్తిడిని జయించండి, సోషల్ మీడియాకు దూరంగా ఉండండి

### దేవరకద్ర ఎస్ ఐ బి నాగన్న



దేవరకద్ర ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : - నిరుపేద పేద మధ్య తరగతి విద్యార్థులకు దేవరకద్ర ఎస్సై బి నాగన్న అన్నారు. దేవరకద్ర ఎస్సై బి నాగన్న మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు చదివే ఆయుధం అని, బాగా కష్టపడ కుండ ఇష్టపూర్వకంగా చదవాలని, పరీక్ష సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, అనవసరంగా భయాందోళనకు, ఒత్తిడికి గురికావొద్దని అన్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని జీవితంలో మంచి ఉద్యోగం సాధించి చదువు చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అప్పుడే జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మనం పుట్టిన జన్మ సార్థకమవుతుందని అన్నారు.

## మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజరుద్దీన్ ని కలిసి మినీ షాది ఖానాలు మంజూరు చేయాలని వినతి



దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : - మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అభివృద్దిన్ నీ శుక్రవారం హైదరాబాదులో సెక్రటేరియట్ లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ. అజారుద్దీన్ ని మర్యాద పూర్వ కంగా కలసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అనం తరం దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట, దేవరకద్ర, భూత్పూర్ మూడు మున్సి పాలిటీలలోను చిన్న చింతకుంట, అడ్డాకుల, మూసాపేట్ మండల కేంద్రాలలో మినీ షాది ఖానాలు మంజూరు చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అజరుద్దీన్ సాను కూలంగాస్పందించినారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



దేవరకద్ర ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : - దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలోని జామా మజీద్ లో శుక్రవారం మైనారిటీ నాయకులు షీరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనీ ఉపవాస దీక్షలు చేపట్టిన మైనార్టీ సోదరులకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్ ఇప్పించండి వినతి

## గురకొండ సర్పంచ్ దాసరి లక్ష్మమ్మ ఉషనప్ప



దేవరకద్ర ఫిబ్రవరి 27 వార్త నిర్భయం : - అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇప్పించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ను శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గూర కొండ గ్రామ సర్పంచ్ దాసరి లక్ష్మమ్మ ఉషనప్ప కలసి గ్రామంలోని ముదిరాజ్, కురుమ కులస్తుల, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్ సంబంధించిన ప్రోస్డింగ్ ఇప్పించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ విన్నవించుకున్నారు. వెంటనే ప్రోసిడింగ్ కాపీలను అందజేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ స్పందించారు. వీరితోపాటు గోరకొండ గ్రామానికి చెందిన నాయకులు శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.